## ఈవారం కథ

# ఈ కథని తాకరాదు

— పులిపాక శ్రీరామచంద్రమూర్తి

కోహినూర్ బార్ అండ్ రెస్టారెంట్ అని పెద్దక్షరాల్లో రాసున్న బోర్డుమీద ఒక చిన్న ట్యూబ్‌లైట్ మినుకు మినుకు మంటోంది.

మెట్లకి కుడివైపు చిన్న కిళ్ళీ కొట్టుంది. అందులో ఓ కుర్రాడున్నాడు. లోపల చెక్కల మీద స్వామి అయ్యప్ప ఫోటో, దానికి అటూ ఇటూ సిల్క్ స్మిత, మమతా కులకర్ణి బ్లో అప్‌లున్నాయి. అతను ఆ సినీతారల్ని కాసేపు చూసి పాపం పాపం అనుకుని మళ్ళీ అయ్యప్పస్వామి వైపు చూసి, దాన్ని కదుగేసుకుని రక్తి ముక్తి బ్యాలెన్స్ షీట్ సమానంగా ఉండేటట్టు చూసుకుంటున్నాడు. ఆ బార్‌కి ఎడమ వైపు కొన్ని మందుల దుకాణాలున్నాయి. ఆ చివర ఓ స్వీట్ షాప్... ఫుట్‌పాత్ మీద భారత దేశంలోని అన్ని ఫుట్‌పాత్‌ల మీదలాగానే జనం లేరు. చిన్న చిన్న దుకాణాలు, పళ్ళు పూలు, జంతికలు, తమలపాకుల బుట్టల వాళ్ళు ఉన్నారు.



రోడ్డుమీద జన జీవనం సాగుతోంది, నిర్నిమిత్తంగా. వాళ్ళు నలుగురూ ఫుట్‌పాత్ మీదకెక్కి బార్ మెట్ల దాకా వెళ్ళారు. వాళ్ళలో ఒకతను కిళ్ళీ కొట్లో సిగరెట్ పెట్టెకొని మిగతా వాళ్ళ దగ్గరకి వెళ్ళాడు. తర్వాత అందరూ లోపలికి వెళ్ళారు.

బైట బార్ అండ్ రెస్టారెంట్ అని ఉన్నా దానికి బార్ లక్షణాలు లేవు. రెస్టారెంట్ లక్షణాలు అసల్లేవు. గుడ్డి విద్యుద్దీపాలు, సిమెంట్ లేచిపోయిన గచ్చు, రాతిపలక లేసిన బల్లలు, ఏ క్షణంలోనైనా విరిగిపోతాం అని బెదిరించే కుర్చీలు...

ఆ హాల్లో అక్కడక్కడ రకరకాల వాళ్ళు కూర్చుని పెద్దగా మాట్లాడుకుంటూ తాగుతున్నారు. వాళ్ళు నలుగురు వెళ్ళి ఒక బల్లచుట్టూ కూర్చున్నారు.

సమయం పది గంటలైంది గాని ఆ బార్ యజమానికి ఎక్సైజ్ వాళ్ళతో, పోలీస్ వీరులతో సత్సంబంధాలుండటం వల్ల అందులో రాత్రి ఎంతసేపైనా కూర్చోవచ్చు.

"వీడు మా ఫ్రెండ్ శర్మ... మీ రెవ్వరూ చూడలేదు గదూ... విజయవాడలో పనిచేస్తున్నాడు జర్నలిస్టు..." చెప్పాడు శాస్త్రి.

"హలో"

"హలో..." అన్నారు వాళ్ళిద్దరూ.

"వీళ్ళు... ఇతని పేరు కృపాసాగరం... ఇతను

ధనరాజ్..."

"హలో... హలో..." అన్నాడు శర్మ వాళ్ళిద్దరితో కలచాలనం చేస్తూ "ఇద్దరూ గ్రాడ్యుయేట్సేరా... ఇంకా ఉద్యోగాలు రాలేదు. ఆ బాధ మరచిపోవడానికి ఎవ్వడో నెలకో సారో, రెండు సార్లో ఇలా అమృత సేవనానికి వస్తుంటారు..."

"వాళ్ళ సరే... నీకూ నాకూ ఏం బాధలున్నాయని వచ్చాం!" అడిగాడు శర్మ నవ్వుతూ.

"మనకేం లేవు.. కానీ బాధల్ని ఉన్నట్టు ఊహించుకుని వాటిని మర్చిపోవడానికి వస్తుంటాం. లేకపోతే లేనిపోని బాధల్ని కొనితెచ్చుకోనడానికి వస్తుంటాం..."

"సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తే తప్ప మనం బాగుపడమండీ" అన్నాడు కృపాసాగరం.

"అప్పుడెప్పుడో అమలు చేశారు గదా... అరవై తొమ్మిది ప్రాంతాల్లో ఏం ఉపయోగం కనిపించలేదు. అందుకని తీసేశారు. ఇప్పుడు ఆడాళ్ళు గొడవ చేశారని, వోట్లు పోతాయని సారా నిషేధం విధించారు" అన్నాడు ధనరాజ్.


"అయితేనేం, చీప్ లిక్కర్ ప్రవాహం మామూలుగానే వుంది" అన్నాడు శర్మ... బార్‌లోనే ఓ మూల చిన్న కంత, దాని పక్కనే [illegible] దాని మీద చీప్ లిక్కర్ సీసాలు, అవి అందుకుని గడగడా తాగేస్తున్న వాళ్ళవైపు చూస్తూ.

"బార్‌లో కూర్చుని మద్య నిషేధం మీద చర్చలేంటి వా మొహం... ఇదుగో బేరర్..." పిలిచాడు కృపాసాగరం.

అప్పటికే రెండుసార్లు వాళ్ళకి దగ్గరగా వచ్చి వెనక్కి వెళ్ళిపోయిన బేరర్ వినయ విధేయతలతో [illegible] బాటిల్‌లా వచ్చాడు.

"సా[illegible]

ఆర్డర్ ఇచ్చాడు కృపాసాగరం. అతను ఐదు [illegible]షాల్లో సరుకూ సరంజామా తెచ్చి బల్లమీద పెట్టి వెళ్ళిపోయాడు. పనిమనిషి తోమిన వంట పాత్రల్ని వాళ్ళ బామ్మ పరీక్షించినట్టు శాస్త్రి బల్ల మీదున్న గ్లాసుల్ని తనిఖీచేసి, ఎందుకైనా మంచిదని




◆ పులి – దంతధావనం ◆

చైనా నేత మావో దంతధావనం చేసేవారు కాదుట. అదేమని ఎవరైనా అడిగితే "పులి ఎక్కడైనా దంతధావనం చేస్తుందటయ్యా?" అనడిగేవారు.

– కలపర్తి సత్యం
ఏలూరు

ఆచారం ప్రకారం వాటిని మళ్ళీ కడిగాడు. ధనరాజ్ నాలుగు గ్లాసుల్లో మద్యంపోసి ఐస్ ముక్కలు వేసి నీళ్ళు పోశాడు.

"చీర్స్..." నాలుగు గ్లాసుల మోతల మధ్య నాలుగు కంఠాలు వినిపించాయి.

"దళిత కుర్రాళ్ళందరూ అంబేద్కర్ రచనలు చదవాలని మా శాస్త్రిగారు రోజూ చెబుతుంటారు సార్" అన్నాడు కృపాసాగరం.

"అవును... దటీజ్ ఎ మస్ట్..." అన్నాడు శర్మ.

"ఆయన చెబుతుంటారు గాని మేం ఎక్కువ చదవడం లేదు సార్... మామూలు కథలూ, నవలలు, సినిమా వార పత్రికలు తప్ప..." నిజాయితీగా చెప్పాడు ధనరాజ్.

"చదవాలి... ఊరికే చదవడం కాదు... అధ్యయనం చెయ్యాలి... అస్పృశ్యత సాంఘిక దురాచారాలు, కుల వ్యవస్థ వీటిమీద ఆయన మంచి గ్రంథాలు రాశాడు. అవన్నీ మీరు చదవాలి..."

"ఇహనించి చదువుతాం సార్..."

"చదివి ఏం ఉపయోగం సార్... అవన్నీ పోతాయా ఏవన్నానా? మా తాతలు, తండ్రులు అలాగే ఆ దురాచారాల మధ్యనే బతికారు. మేం కూడా.. అంతే." కొంచెం నిరాశగా అన్నాడు కృపాసాగరం.

"క్రమంగా తగ్గుతాయ్ సాగరం... అంతేగాని ఒక్కరోజులో పొమ్మంటే పోవు. మీరు చెయ్యాల్సిన పని ఒక్కటే. మెల్లిగా ఉద్యోగాలు సంపాదించి అగ్రవర్ణం ఆధిక్యతని తగ్గించి బాలెన్స్ తీసుకురావాలి" అన్నాడు శాస్త్రి. ధనరాజ్ పెద్దగా నవ్వాడు.

"ఏం ఉద్యోగాలు సార్... నేనూ, మా సాగరం గాడు చెరో పదిహేను ఇంటర్వ్యూలకి వెళ్ళొచ్చాం... ఒక్కటీ దొరకలేదు..."

"నిరాశ పడకండి. అవే వస్తయ్..."

"నిరాశ గాక ఏముంది సార్.. మా ధనరాజ్ గాడికి ఏదో రోజు ప్రపంచం అంతా మారిపోతుంది. మమ్మల్ని కూడా మనుషులుగా గుర్తిస్తారని, ప్రేమిస్తారనే ఆశ ఉంది సార్... కానీ నాకేం లేవు... కావాలంటే మా ఊరికి తీసుకెళ్తాను రండి సార్..."

"పల్లెటూళ్ళలో పుట్టిన వాళ్ళమే మేం కూడా సాగరంగారూ.. మాకూ అన్నీ తెలుసు... మీ బావి మీది, మీ పంపు మీది, మీ వాడ మీది..."

"ఊరు బయట ఊళ్ళురా శర్మా.. దిక్కుమాలిన భారత దేశంలో తప్ప ఎక్కడా లేవు..."

"బాగా చెప్పారు..."

బేరర్ వచ్చి ఏం కావాలని అడిగి, మళ్ళీ వెళ్ళి ఇంకో మద్యం సీసా తెచ్చి పెట్టి అదృశ్యమైపోయాడు.

"మొన్నెప్పుడో ఓసారి కలెక్టర్ వచ్చాడు. మాకు ఇళ్ళు కట్టుకోవడానికి భూములిస్తామని. వచ్చినవాడు మా హరిజనవాడకి రాకుండా అగ్ర వర్ణాల ఇళ్ళకే వెళ్ళాడు. మాకు చాలా బాధేసింది. ఫ్రిజ్‌లు, ఏసీలు, డైనింగ్ టేబుళ్ళు లేక పోవచ్చు. గాని ఉన్నంతలో బాగానే మర్యాద చేస్తాంగదా..."

"అవును నిజమే..." అన్నాడు శర్మ.


"మొన్న మా చెల్లెలు అడిగింది. మన బట్టలు మనమే ఎందుకు ఉతుక్కోవాలని"

---

పమ్మి వెంకయ్యగారు మంచి డాబా కట్టారు. అది చూడ్డానికి వచ్చినతను ఇల్లంతా కలియతిరిగి "పనిలోపని పైన రెండు గ[illegible] వేసియ్యక పోయారా?" అన్నాడు.

"వేద్దామనే అను[illegible]ను. కాని గృహప్రవేశం మరొకడు చేస్తాడని భయపడ్డాను" అన్నాడు దీనంగా.

– వీరభద్రరావ్ పమ్మి




మద్రాసు నుంచి వచ్చే ఓ తెలుగు సినిమా పత్రికలో అరవ కంపోజిటర్ ఉండేవాడు. అతను 'దెబ్బకు థా– దొంగల ముఠా' అనే సినిమా టైటిల్ని 'దెబ్బకు రా–దొంగల మురా' అని కంపోజ్ చేసాడు. అందులో సబ్–ఎడిటర్‌గా పని చేసిన గోపాలకృష్ణ అతనికి 'రా'కి థాకి ఉన్న తేడా వివరించి చెప్పాడు. కంపోజిటర్ కన్‌ఫ్యూజ్ అయ్యాడు.

"మా తమ్ముడేమో రామస్వామి ఊళ్ళో అందరికీ ...వాలు చేస్తాడు, మనకి చెయ్యడేం అనడిగాడు. ...ం చెబుతాం?!"

తమ మీద సామాజికపరమైన వెలి ఇంకా ...సాగుతూనే ఉన్నదని, తమని మనుషులుగా ...ంచడం లేదని, మిగతా వాళ్ళు తమ దగ్గరికి ...ం లేదు, రానివ్వడం లేదని, అనుక్షణం అడు ...గునా అవమానాలు, అనుమానాలతో చస్తూ ...కుతున్నామని, వీటివల్ల ఆత్మన్యూనతా భావం ...పోతున్నదని, ఒక చల్లని చిరునవ్వు, ఒక ...స్యాయమైన పలకరింపు, భుజంమీద ఓ ప్రోత్సా ...కరమైన- చదువు లేనందున వాళ్ళు బాధప ...తున్నారని మద్యపాన విశేష వేళలో అవన్నీ మనసు మారుమూలల మంచి బైట పడుతున్నా యని శర్మ అనుకున్నాడు. దాంతో అతనికి ఎక్కడో ఏదో మానవతా పరమైన పొరలో చిన్న కదలిక, ప్రకంపనం ప్రారంభమైంది.

"అన్నట్టు చెప్పడం మరచిపోయాను. నేను నాట కాలు రాస్తుంటాను. మా శర్మగాడు కథలూ, నవలలూ రాస్తుంటాడు." చెప్పాడు శాస్త్రి.

"రామభద్ర శర్మ అంటే మీరేనా సార్... కొన్ని కథలు చదివాను..." అన్నాడు ధనరాజ్.

శర్మ ఛాతీ ఉప్పొంగింది.

"ఏం కథలు సార్... సాహిత్యం చెడిపో యింది..." అన్నాడు కృపాసాగరం మళ్ళీ నిరాశగా.

"బూతు కథలు, నవలలు, తిమ్మిరి సాహిత్యం, థ్రిల్లర్లూ, కిల్లర్లూ ఎక్కువైపోయాయ్..." అన్నాడు శర్మ.

"అయితేనేం మంచి సాహిత్యం వస్తూనే వుంది సార్" అన్నాడు ధనరాజ్.

"నీ బొంద వస్తోంది... అసలు రావడం లేదు..."

"మావాడు అన్నీ చెడుగా చూస్తాడు..."

శాస్త్రి నవ్వాడు.

"మీ కంటె వయస్సులో పెద్దవాడుగదా... జీవితానుభవం ఎక్కువ"

"ఎక్కువైపోయి నిరాశలో మునిగిపోయాడు...

## మా పెరట్లో పుట్టిన రామాయణం

అభిమానం మమకారం ఎక్కువైనప్పుడు విశాల హృదయంతో ఆసక్తిగా చమత్కరించడం జరుగుతుంది. ఒకసారి ప్రఖ్యాత రచయిత దాశరథి రంగాచార్య రామాయణం గూర్చి చెబుతూ అయిదు సంవత్సరాలున్నప్పటి నుంచే రామాయణం వింటున్నాను. మానన్న గారు ఎంతో బాగా చెప్పేవారని అందులోలీనమై అసలు రామాయణం మా పెరట్లోనే పుట్టిందని అనేశారు అన్నారు. దాంతో సభికులు ఒక్కసారి ఆశ్చర్యంగా నవ్వుకుని వక్త స్పందనకు మెచ్చుకున్నారు.

— జి.శ్రీశైలం

మావాడు వట్టి వేస్ట్" అన్నాడు ధనరాజ్ నవ్వుతూ

"పత్రికలు సర్క్యులేషన్ పెంచుకోడానికి నానా తంటాలు పడుతున్నాయ్. పోటీ పెరిగిపోయింది. అందుకని పాఠకుల బలహీనతల మీద సొమ్ము చేసుకుందామని చూస్తున్నాయి.

అంతమాత్రం చేత నిరాశ పడనక్కర్లేదు సాగ రంగారూ... మంచి సాహిత్యం వస్తూనే ఉంది. ఉంటుంది. మీరు రెండు కోణాల్లోంచి చూడ టం నేర్చుకోండి..." అన్నాడు శాస్త్రి.

మళ్ళీ మూడోసారి మద్యం వచ్చింది. గ్లాసులు నిండాయి. గొంతుల్లోకి వెళ్ళాయి.

"సినిమాలు అలాగే ఉన్నాయ్ సార్... దళిత సమస్య మీద మంచి సినిమా తీస్తారేమోనని చూస్తున్నాను. ఒక్కడూ తీసి చావడం లేదు. ముఖ్యమంత్రి కోసం ప్రాణత్యాగం చేసే ఎస్.ఐ.ల సినిమాలు తప్ప."

"సినిమా రంగం అంతా అగ్ర వర్ణాలదే. వాళ్ళెందుకు తీస్తారు? తీయాలనుకుంటే మీరు రంగంలోకి దిగాల్సిందే."

"దిగినట్టే ఉందిలే..." అన్నాడు కృపాసాగరం మెల్లిగా.

"అదుగో మళ్ళీ నిరాశ... కృపాసాగరం కాదురా నీ పేరు మార్చేసి నిరాశా సాగరం అని పెట్టాలి..." అన్నాడు ధనరాజ్.

అందరూ నవ్వారు.

"అన్ని రంగాల్లోనూ అగ్ర వర్ణాలదే ఆధిక్యత సార్... రాజకీయ రంగం తీసుకోండి... అంతా వాళ్ళదే"

"బి.ఎస్.పి. వచ్చిందిగా" అన్నాడు ధనరాజ్ ఉత్సాహంతో

"ఈసారి ఎన్నికల్లో ఎక్కువ సీట్లు రాకపోవచ్చు. కాంగ్రెస్ వాళ్ళు రాజకీయాల్లో కాకలు తీరిన వాళ్ళు..."

"అందుకే సార్... ఉప ముఖ్యమంత్రి పదవి కోనేరు రంగారావుకిచ్చి మమ్మల్ని దువ్వాలని చూస్తున్నారు. ఈసారి ఆ పప్పులేం ఉడకవు." అన్నాడు ధనరాజ్. అలా ఉడక్కుండా ఉంటే బాగుండునన్నట్టు.

"రాజ్యం వాళ్ళదేరా వెర్రిధనా... కాంగ్రెసోళ్ళు కాకపోతే తెలుగుదేశం అధికారంలోకి వస్తుంది గాని బి.ఎస్.పి. ఏం రాదు. మనోళ్ళు ఇంటికెళ్ళి దళితుల మీద అత్యాచారాలని ఖండిస్తూ పేపర్ ప్రకటనలు ఇవ్వడమే"

"ఒరే నిరాశాసాగరం...ఇంకో పుల్ కొట్టినా నీలో ఆశ పుట్టి చచ్చేటట్టు లేదురా... అందుకని ఈ బిల్లంతా నువ్వే ఇచ్చేయ్... ఇదే నీకు ఘోరమైన శిక్ష..."

అందరూ నవ్వారు.

"అది కాదురా శర్మా... రచయితవి కదరా నువ్వు చెప్పు.. ఈసారి కాంగ్రెస్ వస్తుందా, తెలుగుదేశమా?"

"ప్రజాస్వామ్య మౌలిక సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వం మారాలి. దాని ప్రకారం తెలుగుదేశమే గెలవాలి... జనంలో ప్రభుత్వాన్ని మార్చేంత చైతన్యం లేకపోతే మళ్ళీ కాంగ్రెసే వస్తుంది."

"వెరీగుడ్" అన్నాడు శాస్త్రి సమధికోత్సాహంతో. అతను, అతని తాత, తండ్రి ఇంటిల్లిపాదీ కాంగ్రెస్ మద్దతుదారులే.

## ◆పేద రాష్ట్రపతి◆

ఈనాడు వార్డు కౌన్సిలర్‌కి స్కూటర్, కారు, సొంత ఇల్లు వుంటున్నాయి. ఇక మంత్రి పదవి వస్తే తన హోదాకి తగ్గట్టు పెద్ద బంగళా, కనీసం రెండు కార్లు వుంటాయి.

1961వ సంవత్సరంలో టాంజేనియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి మంచి రాష్ట్రపతిగా వున్న 63 సంవత్సరాల వయస్సుగల జూలియస్ నెయ్‌రెరె చరిత్రలో ప్రపంచ ఐశ్వర్యహీనులైన నాయకులలో ఒకడుగా పరిగణించబడ్డాడు.

ఇతని ఆస్తి విక్టోరియా సరస్సు దక్షిణంగా స్వగ్రామం బుటియాములో వున్న ఇల్లు ఒకటి



మాత్రమే. ఇతనికి ఇతర వ్యాపారాలు, పరిశ్రమలు లేవు. సొంత కారు కూడా లేదు.

— గోపిశెట్టి మానస



## ◆వెదురు◆

వెదురు ఒక రకమైన గడ్డి. ఇది చాలా గట్టిగా 40 మీ. ఎత్తుకి పెరుగుతుంది. ఇవి ఆస్ట్రేలియా, యూరప్‌లో తప్ప మిగతా ఆసియా దేశాల్లో విరివిగా పెరుగుతుంది. రోజుకి మూరెడు చకచకా పెరిగే స్వభావం దీనికుంది.

— భూక్యా రాంజీనాయక్

మళ్ళీ మద్యం వచ్చింది. గ్లాసులు నిండాయి. కాలం వాళ్ళ వరకు స్తంభించిపోయింది.

"ఎన్నికల్లో విజయాల్ని నిర్ణయించేది స్త్రీలే... వాళ్ళు ఎవరికి వోట్లేస్తే వాళ్ళు గెలుస్తారు..." అన్నాడు ధనరాజ్.

"వాళ్ళల్లో అంత చైతన్యం లేదురా... ఆడాళ్ళు లాభంలేదు..." అన్నాడు కృపాసాగరం.

"నీ మొహం"

"నీ మొహం... ఆంధ్రప్రదేశ్‌లో ఫెమినిస్ట్ ఉద్యమం బలంగా వీస్తోంది. అసలు గురూగారూ... మావాడు దేన్నీ పాజిటివ్ దృక్పథంతో చూడడు. అన్నీ నెగటివే."

దాంతో సంభాషణ క్రమంగా ఫెమినిజం, స్త్రీ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, సమానత్వం వైపు మళ్ళింది కాసేపు. తర్వాత అక్కడనించి రాజకీయాల్లోకి మారి జిల్లా స్థాయి నించి పట్టణ స్థాయి దాకా వచ్చి విప్లవ రాజకీయాలవైపు వెళ్ళి పీపుల్స్‌వార్ అగ్ర నాయకుడు గణపతి ఇటీవల దినపత్రికల కిచ్చిన ఇంటర్వ్యూ దగ్గరికి వచ్చి సామాజిక చైతన్యం దిశగా కొద్ది నిమిషాలు సాగి ఆగింది. దాంతో ఆ సంభాషణ విన్న వాళ్ళు, బేరర్లకే వాళ్ళు నలుగురూ నక్సలైట్లనే అనుమానం వచ్చి అది క్షణాల్లో ఎందుకో బలపడిపోయింది. కృపాసాగరానికి మాత్రం ఆ చైతన్య స్ఫూర్తితోనో ఏమో బిల్లు సంగతి గుర్తొచ్చింది.

"మాటల్లోపడి బిల్లు సంగతి చూసుకోలేదు. ఎంతైందయ్యా బిల్లు?"

"రెండొందల అరవై ఒకటి సార్..."

నలుగురి చేతులు జేబుల్లోకి వెళ్ళాయి. డబ్బు బల్లమీది కొచ్చింది. బిల్లు చెల్లించి మిగతా నాలుగు రూపాయలు మీవే తీసుకో అని చెప్పి వాళ్ళు లేచారు.

"టైమెంతైంది?" అడిగాడు శాస్త్రి మెట్లు దిగుతూ.

"రెండూ ఇరవై."

"అబ్బో, చాలా సేపువున్నాం."

రోడ్లన్నీ నిర్మానుష్యంగా వున్నాయిగాని రాత్రి పూట సేవ చేసే రెండు కిళ్ళీ కొట్లు మాత్రం తెరిచే వున్నాయి.

"కిళ్ళీలు, సిగరెట్లు తెచ్చుకుందాం" అన్నాడు శర్మ.

"నా కొద్దు... మీరెళ్ళండి..." చెప్పాడు ధనరాజ్ పొద్దున్నే తను చచ్చినట్లు వేయాల్సివున్న అప్ప గురించి సీరియస్‌గా ఆలోచిస్తూ.

'ముగ్గురూ ఓ కిళ్ళీకొట్టు దగ్గరికి నడిచారు. ధనరాజ్ మాత్రం అక్కడే నిలబడి రాత్రివూట పట్టణ సౌందర్యాన్ని వీక్షిస్తున్నాడు. సిగరెట్లకి, కిళ్ళీలకి శాస్త్రి డబ్బిచ్చాడు.

ముగ్గురూ వెనక్కి తిరిగారు.

అంతలో ఎక్కడనుంచి వచ్చిందో ఏమో, రోడ్డు మీద ఓ పోలీస్ జీపు ప్రత్యక్షమైంది. దాని హెడ్‌లైట్ల కాంతి ధనరాజ్ ముఖంమీద పడింది. అతను చూస్తుండగానే జీపు ఆగడం, ఎస్.ఐ. రాజారావు దిగడం జరిగిపోయాయి చకచకా...

"ఏరా ఇక్కడెందుకున్నావు ఈ టైములో...?" పోలీసుదర్పంతో ప్రశ్నించాడు రాజారావు.

"ఊరికే"

"ఊరికే ఎందుకున్నావు"

"ఊరికే..."

"ఏంరోయ్...వెటకారంగా మాట్లాడుతున్నావు?"

"ఇందులో వెటకారం ఏవుందిసార్? ఊరికే నిలబడ్డాను. వెళ్తున్నాను..."

"ఇంతసేపు ఆర్గ్యూ చేస్తావురాపోలీస్ ఆఫీసర్‌తో, అరంగుళం కదలకుండా... వీణ్ణి జీపులో వెయ్యండ్రా..." అరిచాడు రాజారావు...అప్పటికే సర్వసిద్ధంగా వున్న కానిస్టేబుళ్ళు ఆతడ్ని జీపెక్కించారు.

"మనాణ్ణి పోలీసోళ్ళు జీపులో పడేశారు సార్..." అరిచాడు కృపాసాగరం పరిగెత్తుతూ. పక్కనే ఏదో మాట్లాడుకుంటున్న శాస్త్రి, శర్మ తల ఎత్తి చూసి అతని వెనకే పరిగెత్తారు.

"ఇది అన్యాయం సార్..." అరిచాడు ధనరాజ్.

"వీడెవడ్రా రాత్రివూట...గలాటా చేస్తాడు. ఎక్కించండ్రా" అన్నాడు రాజారావు. కానిస్టేబుళ్ళు ఎక్కించారు.

"ఎందుకు వాళ్ళిద్దర్నీ తీసుకెళ్తున్నారు? దీసీజ్ క్వయిట్..."

"వీడెవడ్రా రాత్రివూట ఇంగ్లీషులో మాట్లాడుతాడు. వీణ్ణి కూడాఎక్కించండ్రా.."

ఎక్కించారు కానిస్టేబుళ్ళు...జీపు సర్రున పక్కకి తిరిగి వచ్చినదారినే వెనక్కి వెళ్ళిపోయింది. నాలుగడుగుల వెనక వస్తున్న శర్మ అక్కడికొచ్చే సరికే అంతా జరిగిపోయింది. అతను కోపంతో మండిపడుతూ ఆ పక్కనున్న కిళ్ళీకొట్టు దగ్గరికి వెళ్ళి అడిగాడు.

"ఈఊరి ఎస్.ఐ. పేరేమిటి?"

"రాజారావు"

శర్మ వెంటనే రిక్షా పిలిచి కూర్చుని 'పోలీస్ స్టేషన్‌కి పోనీ' అన్నాడు. పది నిమిషాల్లో రిక్షా పోలీస్ స్టేషన్ ముందు ఆగింది. అతను డబ్బిచ్చి లోపలికి వెళ్ళాడు.

"మావాళ్ళు ముగ్గుర్ని ఇప్పుడే జీపులో తీసుకొచ్చారు.." అన్నాడు శర్మ గుమ్మం ముందు ఖాకీ విగ్రహంలా నిలబడ్డ కానిస్టేబుల్‌తో.

"వాళ్ళా! వాళ్ళని ఎస్.ఐ.గారు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్ళారు"

"దేనికి"

"డాక్టర్ సర్టిఫికెట్ కోసం"

"సర్టిఫికెట్ ఎందుకు"

"చంక నాకను"

"మీరలా మాట్లాడకూడదు"

"కోర్టులో హాజరుపరచాలంటే సర్టిఫికెట్ వుండాలి"

"నాకు మీ పోలీస్ జీపు ఎదురు రాలేదు మరి"

"ఎన్‌కౌంటర్‌లో వేసెయ్యంలే, దిగులుపడకు... వేరే దారిలో వెళ్ళింది. కావాలంటే నువ్వూ వెళ్ళు..." సలహా ఇచ్చాడు కానిస్టేబుల్ వెటకారంగా నవ్వుతూ.

శర్మ సందిగ్ధంలో పడిపోయాడు. తనిప్పుడు ప్రభుత్వాస్పత్రికి వెళ్తే మంచిదా, లేకపోతే మంచిదా? వెళ్తే ఛేజ్ చేసినట్టుంటుంది. పోలీసులకి ఇంకా ఆగ్రహం తెప్పించినట్టవుతుంది. అందుకని ఎదురు చూడడమే మంచిది. శర్మ అక్కడే నిలబడిపోయాడు. కానిస్టేబుల్ కుర్చీ చూపించలేదు, అతను వీధి రౌడీల్ని, గూండాల్ని మాత్రమే గౌరవించడానికి అలవాటుపడిపోయి చాలాకాలమైపోయింది.

అరగంట తర్వాత జీపొచ్చింది. కానిస్టేబుళ్ళు ముగ్గుర్నీ లోపలికి తీసుకెళ్ళి లాకప్‌లోకి పంపించి తాళం వేసివచ్చి ఆవరణలో నిలబడ్డారు. ఎస్.ఐ. రాజారావు కుర్చీలో జారగిలబడి టోపీ తీసి బల్లమీద పెట్టాడు. ఓ కానిస్టేబుల్ కూజాలోంచి మంచినీళ్ళు తీసుకెళ్ళి అందించాడు.

శర్మ ఎస్.ఐ.వైపు పరిశీలనగా చూశాడు. మొగంలో క్రౌర్యం లేదు. ముదురుతనం లేదు. కళ్ళలో ఖాకీ దర్పం లేదు. లాఠీని విచ్చలవిడిగా ప్రయోగించే మనిషిలా లేదు. అతన్ని బతిమిలాడుకుంటే తన మిత్రుల్ని వదిలేస్తాడని శర్మకి ఎందుకో నమ్మకం కుదిరిపోయింది. అయితే తన అంచనా పూర్తిగా తప్పని అతనికి తర్వాత తెలిసింది.

"నమస్తే..." అన్నాడు శర్మదగ్గరకెళ్ళి.

చెప్పమన్నట్టు చూశాడు రాజారావు విష్ చేయకుండా తలూపుతూ.

**◆కుటుంబ కథా చిత్రం◆**

"ఏమిటి బాబాయ్, ఈ ఊళ్ళో మంచి సినిమా ఏదో ఆడుతోందని తెలుసుకుని వెళ్ళావ్. ఇట్టే తిరిగొచ్చేశావేం?" అడిగాడు శంకరం.

"తీరా ఆ థియేటర్‌కు వెళ్ళేసరికి కుటుంబ సమేతంగా చూడాల్సిన చిత్రం అని పెద్ద బోర్డు కనిపించింది. సరేలే... ఆ సినిమా మా ఊరి కొచ్చాక మా కుటుంబంతో వెళ్ళి చూడొచ్చులే అనుకుని, తిరిగొచ్చేశా," అన్నాడు బాబాయ్!

(జి.వి.జి.)

**◆రాముణ్నివాడుకున్న తీరు◆**

ఒకసారి రామాయణాన్ని గూర్చి చెబుతూ ప్రఖ్యాతరచయిత దాశరధి రంగాచార్యగారు "పూర్వం నుంచి కూడా రాముణ్ని సమాజం నేటి బి.జె.పి. దాకా నానారకాలుగా వాడు కుంటూనే వున్నది. తుల్సీదాసు మాత్రం సమైక్యతకోసం రామాయణం రాశాడు. ఉత్తర హిందూస్థాన్‌లో ప్రతిఇంట తులసిరామాయణం వుంటుందని" అన్నారు. వాస్తవాన్ని వివరించినందుకు సారస్వత ప్రియులంతా హాయిగా ఆనందం అనుభవించారు.

— జి.శ్రీశైలం

"ఇప్పుడు మీరు తీసుకొచ్చి లాకప్‌లో వేసిన ముగ్గురూ నా ఫ్రెండ్స్... వాళ్ళని వదిలెయ్యండి..."

"ఎందుకు వదిలెయ్యాలి?"

"వాళ్ళే నేరం చెయ్యలేదు..."

"తాగిరోడ్డుమీద తందనాలాడుతుంటే ఊరుకుంటామా?"

"తాగిన మాట నిజమేగాని ఇప్పుడేమీ సంపూర్ణ మద్య నిషేధం అమల్లో లేదు. వాళ్ళేం తందనాలాడ్డం లేదు"

"ఇక్కడెందుకున్నావని అడిగితే వెటకారంగా మాట్లాడుతాడేమిటి?"

"పొరపాటే, ఈసారికి వదిలెయ్యండి.."

"వదిలేది లేదు. రేపు కోర్టులో హాజరుపరుస్తాం"

"చాలాసిల్లీ ఇష్యూ... ఈ మాత్రందానికే మీకు కోపం ఎందుకొచ్చిందో అర్థం కావడంలేదు."

"ఎందుకు రాదు? మీతో వెటకారంగా మాట్లాడితే మీకు రాదా?"

"మీరలా ఊహించుకుంటున్నారు తప్ప..."

"ఎలా ఊహించుకోవాలో మీరు నాకు నేర్పక్కర్లేదు. మాకు తెలుసు. ఈ ఆర్గ్యుమెంట్ అనవసరం' '

"అది కాదుసార్...కావాలంటే నేను వాళ్ళ తరపున అపాలజీ లెటర్ రాసిస్తాను. మావాళ్ళని వదిలెయ్యండి. నేనొచ్చిన సందర్భంలోనే వాళ్ళు పార్టీ అరేంజ్ చేశారు"

"లెటర్ అనవసరం. వాళ్ళమీద నాకేం ద్వేషం లేదు. రేపు కోర్టులో హాజరుపరుస్తాను. మీరిక ఇంటికెళ్ళి రేపొద్దున రండి..." మరో మాటకి అవకాశం లేకుండా ఎస్.ఐ. రాజారావు కుర్చీలోంచి లేచి మోటారుసైకిల్‌మీద ఇంటికి వెళ్ళిపోయాడు.

చేసేదేంలేక లాకప్ దగ్గరికెళ్ళాడు శర్మ. వాళ్ళు ముగ్గురూ దుర్భరమైన పరిస్థితిలో పడిపోయినట్టు లాకప్ కటకటాలకి ఆనుకుని బైటికి చూస్తున్నారు.

"ఏమన్నాడా ఎస్.ఐ." అడిగాడు శాస్త్రి

"వదిలిపెట్టడుట...అపాలజీ లెటర్ రాసిస్తానన్నాను. వినలేదు.

రేపు కోర్టుకి తీసికెళ్తాట్ట."

"అనవసరంగా తాగాంరా..."

"తాగడం తప్పకాదు సార్...నేను వెళ్తున్నాసార్ అంటే అందులో ఆయనకేదో వెటకారం కనిపించింది. అదీ విచిత్రం..."

"ఛ..ఛ..రేపు కోర్టుకి తీసుకెళ్తే అసహ్యంగా వుండదూ...తాగి అల్లరి చేశామని కేసు పెడతారేమో"

"ఏం చేస్తాం తప్పదు. భరించాల్సిందే..."

"టైమెంతయింది గురూగారూ..." అడిగాడు కృపాసాగరం.

"మూడున్నర...అన్నట్టు మీ దగ్గర వాచీ లేదు గదూ. ఇది ఉంచండి" వాచీ తీసిచ్చాడు శర్మ.

ఓ కానిస్టేబుల్ అప్పటికే వచ్చి అనుమానంగా చూడడం ప్రారంభించడంతో శర్మ మిత్రులకు చెప్పి బంధువుల ఇంటికెళ్ళాడు.

మర్నాడు ఉదయం పదిగంటలైంది.

శర్మ, మరో మిత్రుడు ఖామప్రసాద్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కెళ్ళాడు. మళ్ళీ ఇద్దరూ ఎస్.ఐ. రాజారావుని బతిమిలాడారు. ఈసారి మరింత అభ్యర్థనాపూర్వకంగా.

"సి.ఐ.గారొస్తారు. ఆయనతో మాట్లాడుకోండి. ఆయన వదిలేస్తే తీసుకెళ్ళండి..."

"మళ్ళీ సి.ఐ.గారిదాకా ఎందుకుసార్? మీరే సెటిల్ చేసెయ్యండి..."

"ఒరేయ్...వాళ్ళు ముగ్గుర్నీ ఇటు తీసుకురారా..." అరుపులాంటి కేకతో ఆజ్ఞాపించాడు రాజారావు. ఓ కానిస్టేబుల్ వాళ్ళని తీసుకువచ్చాడు. శాస్త్రి ఎస్.ఐ. బల్లదగ్గరకొచ్చాడు. కృపాసాగరం ధనరాజ్ కొంచెం ఎదురుగా నిలబడ్డారు.

"నీ పేరేమిటి?"

"శాస్త్రి"

"ఏం చేస్తుంటారు?"

"ఆర్.ఎం.పి. డాక్టర్ని..."

"నాటకాలు కూడా రాస్తుంటాడు సార్... ఒక నాటకంలో మన పోలీసోళ్ళని నానాతిట్లు తిట్టాడుసార్..." చెప్పాడు కానిస్టేబుల్.

"అహ.."

"అదేకాదుసార్...మొన్నీమధ్య గుడివాడలో పశ్చాత్తాప పరిహారం అనే నాటకం వెయ్యబోయాడు సార్..."

"వేశాడా?"

"లేదుసార్...కుదరలేదు"

"అందులో కూడా మన డిపార్ట్‌మెంట్‌ని తిట్టాలని చూశాడా?" అడిగాడు రాజారావు. పోలీసుశాఖ ఏదో పరమ పవిత్రమైనదన్నట్టు.

"కాదు సార్...మన కుర్రాళ్ళు ఎవరో అమ్మాయిని మానభంగం చేసి డబ్బులిస్తాం అన్నారు సార్"

"అందులో తప్పేం ఉంది?" అడిగాడు రాజారావు పరమాశ్చర్యంగా.

"తప్పు చేసినప్పుడు డబ్బులికి కక్కుర్తి పడకండి. నేరస్థుల్ని జైలుకి పంపించండి అని ఉద్బోధించడానికి ఈయన నాటకం రాశాడు సార్...

"పోనీలే... ఆ నాటకం ఆడలేదుగదా. అది మంచిపనే. ఇప్పుడు రాత్రి రెండున్నరదాకా తాగి తందనాలాడడం మాత్రం తప్పే"

"అవును తప్పే...ఒప్పుకుంటున్నాను. ఈసారికి వదిలెయ్యండి"

"వదిలెయ్యం...పోలీసుల మీద మా కుర్రాళ్ళ మీద మీకింత కక్ష ఉన్నప్పుడు మాకెందుకుండదూ? కోర్టులో హాజరుపరుస్తాను అక్కడే చూసుకోండి"

"అది కాదుసార్..."

"ఇంకేం మాట్లాడొద్దు..." అన్నాడు రాజారావు సీరియస్‌గా, కాసేపు వాళ్ళలా బతిమిలాడితే తనెక్కడ వదిలిపెడతానోనని భయపడుతూ. కానిస్టేబుళ్ళు మళ్ళీ వాళ్ళని లాకప్‌లోకి నెట్టి తలుపేశారు.

ఇంతలో ఓ పోలీసుజీపొచ్చి ఆవరణలో ఆగింది. రాజారావు, మిగతా కానిస్టేబుళ్ళు ఎదురు వెళ్ళారు. అందులోంచి సి.ఐ. బాలాజీరావు హుందాగా దిగాడు. ఆయన తొక్కతీసిన యాపిల్ పండులా వున్నాడు. బట్టతల...నెనకాల నాలుగుపీచులు...వాటికినూనె రాసి నున్నగా దువ్వాడు. బూట్లు, బట్టతలమీద సూర్యకిరణాలు పడి ఎర్రెర్రగా మెరుస్తున్నాయి. సెల్యూట్‌లు అందుకుని చకచకా తనగదిలోకి వెళ్ళాడు. రాజారావు కూడా లోపలికి వెళ్ళి అసలు సంగతి వివరించాక ఆయన లేచి లాకప్ దగ్గరికి వెళ్ళాడు. ముగ్గురూ మళ్ళీ బైటికి వచ్చారు, కానిస్టేబుల్ తాళం తీసాక.

"మీ పేర్లేంటిరా?"

చెప్పారు ముగ్గురూ. సి.ఐ. బ లాజీరావు పెద్దగా పోలీస్ స్టేషన్‌లో కిటికీల ఇనుప చువ్వలు, లాకప్ కడ్డీలు కరిగిపోయేట్టు భీకరంగా నవ్వాడు.

"నీ పేరు శాస్త్రి...నీ పేరు కృపాసాగరం...నీ పేరు ధనరాజ్... అచ్చా..."

వాళ్ళు ముగ్గురూ అయోమయంగా చూశారు. మళ్ళీ బాలాజీరావే అన్నాడు.

"నువ్వు బాపనోడివి. తెలుస్తూనే వుంది. నీ కులం ఏవిట్రా?"

"ఎస్.సి.ని"

"నువ్వురా?"

"ఎస్.టి.ని"

"అహ...రేయ్ శాస్త్రి...బాపనోడివైయ్యుండి

ఏళ్ళతో తిరుగుతావేంటి?"

"వీళ్ళు నీ ఫ్రెండ్స్..."

"అంటే కులమత భేదాలేం లేవన్నమాట... అచ్చా...

బాగుంది...వీళ్ళ ముగ్గురి ఫోటోలు తీయించండ్రా...

రౌడీ షీట్లు ఓపెన్ చేద్దాం..."

"వాళ్ళే తప్పూ చెయ్యలేదుసార్..." అన్నాడు అప్పటిదాకా దూరంగావుండి అదంతా గమనిస్తున్న శర్మ దగ్గరికి వెళ్తూ.

"నువ్వెవరు"

"నేను విజయవాడలో జర్నలిస్టుని...వీళ్ళ ఫ్రెండుని..."

"అయితే ఏవిటి? బెదిరిస్తున్నావా?" అరిచాడు సి.ఐ. అనవసరంగా.

"అది కాదుసార్.."

"నువ్వసలు నాతో మాట్లాడొద్దు. ఈయన క్కూడా ఫోటో తియ్యండ్రా" అన్నాడు సి.ఐ. రోషంగా. భానుప్రసాద్ మిత్రుణ్ణి భుజంమీద చెయ్యేసి వెనక్కి తీసుకెళ్ళాడు.

"మేమే తప్పూ చెయ్యలేదుసార్" అన్నాడు శాస్త్రి మెల్లిగా.

"మీరేం చేశారో నాకు తెలుసు. రాత్రి రెండున్నరదాకా తాగి తందనాలాడ్డం ఎందుకు? బుద్ధుందా లేదా? కోర్టులో చూసుకుందాం..."

"అది కాదుసార్..."

"ఎవరూ నాతో మాట్లాడొద్దు..." తన గది లోకి వెళ్ళాడు సి.ఐ. బాలాజీరావు. శర్మకి, భానుప్రసాద్‌కి ఏం చెయ్యాలో తోచక మెల్లిగా రోడ్డుమీదికెళ్ళారు.

"ఏంచేద్దాం?" అడిగాడు శర్మ

"వాళ్ళవాళ్ళకి చెప్పి తీసుకొద్దామా?"

"దళిత కుర్రాళ్ళకా? ఎందుకూ లేనిపోని గొడవ. ఇమ్మ్యా బాగాలేదు"

"పోనీ అని ఊరుకుంటే కోర్టుకి తీసుకెళ్తారు. ఒకవారమో రెండు వారాలో జైలుశిక్ష తప్పదు"

"జరిమానా వేసి వదిలేస్తారేమో"

"ఏమో.. ఆ సి.ఐ.ని చూస్తుంటే వాళ్ళని జైలుకే పంపేట్టున్నాడు. మహా కర్కోటకుడు. రాత్రి స్టేషన్‌లో లేడు కాబట్టి మనవాళ్ళు బతికిపోయారుగాని వుంటే వేలమీద పాకించేవాడు. కాళ్ళు చేతులు విరగ్గొట్టి..."

"అయితే ఏం చేద్దాం?"

"అదే అంతుపట్టడం లేదు" అన్నాడు శర్మ సాలోచనగా.

"ఓ పని చేద్దాం...మా నాయుడు బాబాయికి చెప్పి చూద్దాం"

"ఓ.కె."

పది నిమిషాలు మాట్లాడిన తర్వాత నాయుడు తళతళలాడే మోటారు సైకిల్‌మీద పెళపెళలా డిపోతూ పోలీస్ స్టేషన్‌ముందు దిగాడు. గ్లాస్కో ధోవతి, ఇస్త్రీ చేసిన ఖద్దరు లాల్చీ, చేతిలో త్రిబుల్‌ఫైవ్ సిగరెట్ పెట్టె...మెళ్ళో పులిగోరూ... అట్టహాసంగా లోపలికి వెళ్ళి రెండు నిమిషాలు మాట్లాడాడు. అంతే, లాకప్‌లో వున్నవాళ్ళకి విముక్తి లభించింది.

"వస్తాం నాయుడుగారూ...థాంక్స్..." చెప్పారు కృపాసాగరం, ధనరాజ్. నాయుడు నవ్వాడు తలూపుతూ.

"వస్తామండీ...మళ్ళీ కలుద్దాం..." మిత్రులికి చెప్పి వెళ్ళిపోయారు వాళ్ళు.

"కాఫీకెళ్దాం వుండు..." అన్నాడు నాయుడు దగ్గర్లోని ఓ క్లాస్ హోటల్‌కి దారితీస్తూ. మిగతా వాళ్ళు బుద్ధిగా అనుసరించారు.

"నాలుగు జిలేబి, నాలుగు బాదం పాలు" చెప్పాడు నాయుడు దర్పంగా.

"ఏం శాస్త్రి మొత్తానికి లాకప్‌లో పదిగంటలు వున్నారోయ్ వీరోచితంగా"

"ఏదో మీ దయవల్ల బైటపడ్డాం. కాని అసలు నాయుడుగారూ మా తప్పేం లేదు.."

"నాకు మొత్తం తెలుసు"

"మా తప్పేమిటో చెప్పండి"

"తప్ప వాళ్ళది కాదు, నీది..." అన్నాడు నాయుడు.

"నాదేం తప్ప..తాగడం అంటారా అది తప్పే.. అది కాదు"

"ఇంకేవిటో చెప్పండి"

"వాళ్ళని చేరదీసి స్నేహం చేయడం... అంటరానివాళ్ళని దూరంగానే ఉంచాలి. మన పెద్దోళ్ళు వాళ్ళని ఊరికి దూరంగా తరిమేసింది ఊరికే పనీ పాటా లేకకాదు. వాళ్ళన్నీ ఆలోచించే ఆ పనిచేశారు. ."

"అందుకని వాళ్ళతో స్నేహం చెయ్యకూడదంటారా"

"అంతేమరి...సెంటర్‌లో ఫుట్‌పాత్ మీద ఆ దేఢ్‌గాళ్ళతో మాటలేవిటి? ఆ నవ్వులు జోకులేవిటి? వాళ్ళతో కాఫీ టిఫిన్లకి వెళ్ళడం ఏవిటి? నువ్వక్కడ వుంటేనే వాళ్ళు చేరుతున్నారు. మా కుర్రాళ్ళెవరూ వాళ్ళతో స్నేహం చెయ్యరు.."

"అవుననుకోండి"

"నీ నాటకాల మిత్రుడు చెప్పాడు నువ్విలాంటి వెధవ్వేషాలు వేస్తున్నావని, అంబేద్కర్ పుస్తకాలు చదివి బుర్ర పాడుచేసుకుంటున్నావని..."

"వాళ్ళు కూడా..." నసిగాడు శాస్త్రి.

"వాళ్ళు కూడా మనలాంటి మనుషులే. మన కున్న హక్కులూ స్వేచ్ఛ వాళ్ళక్కూడా ఉన్నాయ్. వాళ్ళని మనం గౌరవంగా చూడాలి. వాళ్ళతో స్నేహం చెయ్యాలి. ప్రేమించి చావాలని నీతిసూక్తులు చెప్పకు శాస్త్రి...అట్లాంటి చెత్తా చెదారం నేను వినను. ఎవర్ని ఎక్కడుంచాలో అక్కడుంచాలి" అన్నాడు నాయుడు తన ఫ్యూడల్ ఫిలాసఫీ మొత్తాన్ని నాలుగుముక్కల్లోకి కుదించేసి కళ్ళెర్రజేసి.

జిలేబీలు వచ్చాయి. అందరూ తిని బాదం పాలు తాగారు.

"ఇందులో తప్పేం లేదు నాయుడుగారూ..."

"ఈ సూక్తులే వద్దన్నాను. మనం మనం ఒకటిగాని ఆ దేఢ్‌గాళ్ళని వెనకేసుకొస్తూ నాతో మాట్లాడకు. మంటెక్కుతుం అవునూ నువ్వు నాటకాలు రాస్తుంటావుగదూ..."

"అవును..."

"ఆడుతుంటావుగదూ..."

"అవును"

"నీకు బుద్ధి చెప్పడానికి నేనే ఈ లాకప్ డ్రామా రాసి ఆడేశాను. ఎస్.ఐ. సి.ఐ.లు కేవలం పాత్రధారులే. ఎలాఉంది" అన్నాడు నాయుడు విజయగర్వంతో.

ఎవరూ ఏం మాట్లాడలేదు.

●



◆బహుమతి◆

వంశీ, మురళీ ఓ చెరువు వద్దకి వెళ్ళారు.

నీళ్ళలోపడ్డవాళ్ళని రక్షించిన వాళ్ళకి ఐదు వందల రూపాయిల బహుమానం అన్న బోర్డు కనిపించింది వంశీకి.

వెంటనే వంశీ నీళ్ళల్లోకి దూకాడు. ఇప్పుడు మురళీ అతని రక్షించాలి.

"రక్షించు–రక్షించు!" కేకలు వేస్తున్నాడు వంశీ. మురళీ ఎంతకీ నీళ్ళల్లోకి దూకలేదు. కారణం మరో బోర్డులో ఇలా వుంది – "శవాలు వెలికితీసిన వాళ్ళకి వెయ్యి రూపాయిల బహుమానం"

– పి. సురేష్‌కుమార్